

2 లో..

మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహించాలి..

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 28 మార్చి 2026 పేజీలు : 14



11 లో..

## నేడు బుద్ధవనం రానున్న 22 దేశాల బౌద్ధ ప్రతినిధులు

బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య

నాగార్జునసాగర్,మార్చి,27 ప్రజా జ్యోతి అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ టూరిజం నిర్మించిన నాగార్జునసాగర్ లోని బుద్ధ వనానికి 22 దేశాల బౌద్ధ ప్రతినిధులు శనివారం సందర్శించ నున్నట్లుగా ప్రకటనలో తెలిపార

## మునుగోడుకు కృష్ణా జలాల
# కోసం...సిపిఐ పోరుబాట

ఏదుల రిజర్వాయర్ వద్ద 436 మీటర్ల ఎత్తు నుంచి డిండి కాలువలకు నీటిని వదలాలి

దిండి లిఫ్ట్ ఇరిగేషన్ లోని ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి

రాచకొండలో రిజర్వాయర్ ఏర్పాటు చేయాలి

ఈనెల 28 నుంచి సిపిఐ ప్రచార జాత ప్రారంభం





2 లో..

## కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

## కృత్రిమ కొరత సృష్టిస్తే...
# సహించేది లేదు..!
- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

అధికారులతో కలిసి గ్యాస్ గోదాములు,పెట్రోల్ బంకుల తనిఖీ



2



2 లో..

## ఆలేరును అన్ని రంగాల్లో
# అగ్రగామిగా తీర్చిదిద్దుతా

3 లో..

ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

# మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహించాలి...

## నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

### ఘనంగా మహిళా దినోత్సవం

### వివిధ రంగాలలో సేవలందిస్తున్న మహిళా ప్రముఖులకు సత్కారం.

నల్గొండ, మార్చి 27 (ప్రజా జ్యోతి)

మహిళలు తాము ఎంచుకున్న రంగంలో విజయం సాధించడానికి పురుషులు తగిన ప్రోత్సాహం సహకారం అందించాలని నల్లగొండ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం రాత్రి స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో వాసవి క్లబ్ కె సి జి ఎఫ్ నల్గొండ, వాసవి క్లబ్ స్ఫూర్తి ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవం కార్యక్రమంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి



పాల్గొని మాట్లాడారు.. ప్రజలకు ఎంతో విలువైన సేవలు అందిస్తున్న మున్సిపల్ వర్కర్స్, ఆశా వర్కర్స్,హోంగార్డ్స్, షీ టీమ్స్, డాక్టర్స్, లాయర్స్ లతోపాటు ఇతర రంగాలలో సేవలు అందిస్తున్న మహిళ ప్రముఖులను శాలువాలతో సత్కరించి మేమంటోలు అందజేసి వారి సేవలను కొనియాడారు, నేడు మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో రాణిస్తూ ముందుకు దూసుకుపోతున్నారు అని అన్నారు. మహిళలకు సహనం ఓర్పు ఎక్కువ అని కుటుంబ బాధ్యతలతో పాటు ఇతర బాధ్యతలను సక్రమంగా నెరవేస్తూ సమాజంలో గుర్తింపు తెచ్చుకుంటున్నారని అన్నారు.ప్రతి మగాడి విజయం వెనుక మహిళ ఉంటుందని ఆకాశంలో సగం భూదేవిలో సగం మహిళని మహిళలను గౌరవిస్తే మంచి జరుగుతుందన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 104 ఏ డిస్ట్రిక్ట్ గవర్నర్ వీరెల్లి సతీష్ కుమార్ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో 48 డివిజన్ కార్పొరేటర్ యామా కవితా దయాకర్ తో పాటు పలువురు మహిళ కార్పొరేటర్లు, వాసవి క్లబ్ స్ఫూర్తి అధ్యక్షురాలు మిట్టపల్లి సంతోషి,కార్యదర్శి మురారి శెట్టి నందిని, కోశాధికారి తాడిచెట్టి విజయ, వాసవి క్లబ్ కెసిజిఎఫ్ నల్గొండ అధ్యక్షుడు మిట్టపల్లి వాత్సవ్, కార్యదర్శి మురారిశెట్టి శంకర్, కోశాధికారి తాడిచెట్టి సంతోష్, తో పాటు వివిధ హోదాలలో ఉన్న వాసవి క్లబ్ సభ్యులు కోటగిరి రామకృష్ణ, మిట్టపల్లి రామన్న, తాళ్లపల్లి రాము, నూనె కిషోర్ కుమార్ నల్గొండ సంతోష్,వనం గోపికృష్ణ, వీరయ్య, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మి డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ రాగ మాలిక, డాక్టర్ సంతోషి, తోపాటు వివిధ వాసవి క్లబ్ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

నాంపల్లి,మార్చి,27(ప్రజాజ్యోతి):శ్రీరామనవమి వేడుకలు పురస్కరించుకొని శుక్రవారం నాంపల్లి మండల వ్యాప్తంగా సీతారామాంజనేయ స్వామి ఆలయ సన్నిధిలో సీతారాముల కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణలతో శాస్త్రోకంగా అభిషేకం చేసి, అంగరంగ వైభవంగా మంగళ వాయిద్యాల నడుమ కన్నుల పండుగగా జరిగింది. స్వామివారి కళ్యాణ మహోత్సవం నాంపల్లి పట్టణ కేంద్రంలో భక్త మార్కండేయ ఆలయ చైర్మన్ కోట రఘునందన్ దంపతులు, వీరమల్ల ఆనంద్ కుమార్ దంపతులు జరిపించారు. పలువురు స్థానికులు స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దివ్య కళ్యాణోత్సవాన్ని తిలకించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క చంద్రశేఖర్ దంపతులు, ఉప సర్పంచ్ పానగంటి నిర్మల వెంకటయ్య దంపతులు, పున్న కోటయ్య దంపతులు, పెద్దిరెడ్డి సంఖ్యలో పాల్గొన్నారు.

# కృత్రిమ కొరత సృష్టిస్తే... సహించేది లేదు..! - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

### అధికారులతో కలిసి గ్యాస్ గోదాములు,పెట్రోల్ బంకుల తనిఖీ

మిర్యాలగూడ, మార్చి 27,( ప్రజాజ్యోతి ):

ఆపద సమయంలో ఇంధన సరఫరాలో కృత్రిమ కొరత సృష్టిస్తే సహించేది లేదని చర్యలు తప్పవని హెచ్చరించారు మిర్యాలగూడ




ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ). శుక్రవారం మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ లతో కలిసి పలు కంపెనీల గ్యాస్ గోదాములు, పెట్రోల్ బంకులను తనిఖీ చేశారు. స్టాక్ రికార్డులను



పరిశీలించారు, గ్యాస్ డెలివరీ బాయ్స్, పెట్రోల్ బంక్ సిబ్బంది, ఏజెన్సీ యజమాలనుండి ఇంధన సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో వంట గ్యాస్, పెట్రోల్,డీజిల్ సరఫరాలలో ఇలాంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను,అధికారులను డీలర్లను ఆదేశించారు. స్టాక్ పాయింట్ల వద్ద నిరంతరం నిల్వలు ఉండేలా చూసుకోవాలని కోరారు. పరిస్థితికి అనుగుణంగా కృత్రిమ కొరత సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యుద్ధం ఇంకా పరిసమాప్తి కాకపోవటం వలన పరిస్థితులను అర్థం చేసుకుని ప్రజల ఇబ్బందులు తొలగించేలా డీలర్లు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి.శ్రీనివాస్, రెవిన్యూ, సివిల్ సప్లై అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మునుగోడుకు కృష్ణా జలాల కోసం...సిపిఐ పోరుబాట

ఏదుల రిజర్వాయర్ వద్ద 436 మీటర్ల ఎత్తు

నుంచి డిండి కాలువలకు నీటిని వదలాలి

దిండి లిఫ్ట్ ఇరిగేషన్ లోని ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి

రాచకొండలో రిజర్వాయర్ ఏర్పాటు చేయాలి

ఈనెల 28 నుంచి సిపిఐ ప్రచార జాత ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం,

మార్చి 27, (ప్రజాజ్యోతి) : కరువు నేల మునుగోడు నియోజకవర్గానికి కృష్ణా జలాల కోసం సిపిఐ పార్టీ మరో ఉద్యమానికి సిద్ధమయింది. కొన్ని దశాబ్దాల నుంచి సిపిఐ పార్టీ మునుగోడు, దేవరకొండ నియోజకవర్గం డిండి లిఫ్ట్ ఇరిగేషన్, ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టులను పూర్తి చేసి సాగు తాగు నీటిని అందించాలని డిమాండ్ తో అనేక ఉద్యమాలను నిర్వహించింది. ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభమైన ఎస్ఎల్బీసీ సొరంగ పనులు దశాబ్దాలుగా కొనసాగుతున్నాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ దిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేయాలని సంకల్పంతో చర్లగూడెం ప్రాజెక్టు తో పాటు 30 టీఎంసీల నీటి నిల్వ కోసం పలు అనుబంధ ప్రాజెక్టులను ప్రారంభించారు. కానీ 10 ఏళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల పనులు చాలా వరకు పనులు ప్రారంభించిన పూర్తి చేయలేకపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి కాలువలకు 436 మీటర్ల ఎత్తు నుంచి నీటిని సరఫరా చేయడానికి నిధులు కేటాయించారు. కానీ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా అక్కడి ఇంజనీర్లు డిండి కాలువలకు 440 మీటర్ల ఎత్తు నుంచి నీటిని తీసుకోవాలని నిర్ణయించడంతో ఈ ప్రాంత రైతాంగమంతా ఆందోళన చెందుతూ వస్తున్నది. ఒకవైపు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు 436 మీటర్ల ఎత్తు నుంచి నీటిని సరఫరా చేయాలని నిర్ణయించడం డిండి కాలువలకు మాత్రం ఎత్తును పెంచడంతో రాజకీయ పార్టీలలో ప్రజలలో ఆందోళన ప్రారంభమైంది. దీనికోసం సిపిఎం, టిఆర్ఎస్, ఈ ఎల్ వి ఫౌండేషన్ సభ్యులు కొంత ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారు. సిపిఎం పార్టీ గతంలోనే లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని ఉద్యమాలు నిర్వహించింది. సిపిఎం పార్టీ మరో మారు కృష్ణ నీటి కోసం ఇటీవల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టింది.

**సిపిఐ పోరుబాట..**

మునుగోడు నియోజకవర్గానికి కృష్ణా జలాల విషయంలో జరుగుతున్న అన్యాయాలను గుర్తించి న సిపిఐ పార్టీ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తీవ్రంగా స్పందించారు. ఇటీవల నల్లగొండలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలోనే ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి కాలువలకు వచ్చే నీటి సరఫరా లో జరుగుతున్న అన్యాయాన్ని నిలదీశారు. మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు దశాబ్దాలుగా అన్యాయం జరుగుతుందని కృష్ణ నీటి కోసం చేపట్టిన పలు ప్రాజెక్టులు వృధాగా మారిపోయే ప్రమాదం ఉన్నదని గుర్తు చేశారు. ఏదుల రిజర్వాయర్ నుంచి ప్రభుత్వం నిర్ణయించిన 436 మీటర్ల ఎత్తు నుంచి నీటిని సరఫరా చేసి చర్లగూడెం ప్రాజెక్టు వరకు నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. చర్లగూడెం ప్రాజెక్టు నుంచి లిఫ్ట్ ఏర్పాటు చేసి సంస్థాన్ నారాయణపురం మండలంలోని రాచకొండ ప్రాంతంలో మరో రిజర్వాయర్ నిర్మిస్తేనే మండలంలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందుతుందని సిపిఐ పార్టీ స్పష్టం చేస్తున్నది. సంస్థాన్ నారాయణపురం మండలంలోని సగం గ్రామాలు, చౌటుప్పల్ మండలంలోని కొన్ని గ్రామాలకు రాచకొండ రిజర్వాయర్ నిర్మాణం చేసి తంగేడుపల్లి చెరువు, సంస్థాన్ నారాయణపురం లోని మేళ్లచెరువు, జనగాం లోని మొలక చెరువు, చిల్లాపురం పెద్ద చెరువు తో పాటు పలు చెరువులకు ఈ రిజర్వాయర్ ద్వారా నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాలకు సిద్ధమయ్యారు. ఈనెల 28 నుంచి ప్రజలను చైతన్యవంతం చేయడానికి జీపు ప్రచార జాతను చేపట్టనున్నారు. అనంతరం నియోజకవర్గ ప్రజలను చైతన్య పరిచి బహిరంగ సభను నిర్వహించాలని సిపిఐ పార్టీ పార్టీ ముందుకు సాగుతున్నట్లు ఆ పార్టీ నాయకులు వివరించారు.



# టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి





**మిర్యాలగూడ, మార్చి 27,( ప్రజాజ్యోతి ):**

టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మిర్యాలగూడ మండలం కిష్టాపురం గ్రామంలో నార్కెట్ పల్లి – అద్దంకి రహదారిపై జరిగింది. రూరల్ ఎస్సై ఎం లక్ష్మయ్య తెలిపిన వివరాల మేరకు దామరచర్ల మండలం కేశవాపురం గ్రామానికి చెందిన చెవుల వెంకటేశ్వర్లు (54) తన మోపేడ్ పై మిర్యాలగూడ వైపు వెళ్తుండగా అదే దారిలో వస్తున్న టిప్పర్ అతివేగంగా వెనక నుండి బలంగా బైక్ ను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి ముగ్గురు సంతానం. మృతుని భార్య సైదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

# ఆలేరును అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దుతా

**ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

**ఆలేరు మార్చి 27 ప్రజా జ్యోతి**

ఆలేరు పట్టణ అభివృద్ధి కోసం అందరం కలిసి పార్టీలకు అతీతంగా పనిచేసి చూపిస్తానని ఆలేరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దుతానాని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన 2026బి,2027 వ ఆర్థిక సంవత్సరం యొక్క బడ్జెట్ ప్రత్యేక సమావేశానికి వారు హాజరై మాట్లాడుతూ రోడ్లు డ్రైనేజీ స్ట్రీట్ లైట్స్ ప్రతి ప్రాథమిక సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచనలు ఇచ్చారు. స్వచ్ఛతపై ప్రత్యేకంగా దృష్టి సాధిస్తూ ప్రతి వార్డు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. త్రాగునీటి సమస్యలు ఎక్కడైనా ఉంటే వెంటనే పరిష్కరించాలని కోరారు. పన్నులు ఆదాయం వనరుల పెంపు ద్వారా మున్సిపాలిటీ ఆర్థిక స్థితి బలపడేలా కృషి చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను వినేందుకు వార్డు స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కౌన్సిలర్లకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ జగన్మోహన్, కౌన్సిలర్లు పాకాల మౌనిక హరీష్, వానరాశి



మరియమ్మ మార్కు, యాట శివ, బీజాని కళ్యాణి, బోట్ల సంపత్, పాసికంటి సంపత్, పస్తం ఆంజనేయులు, మల్లెల సరిత శ్రీకాంత్, జూకంటి సంపత్, జట్ట నీరజ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి మండలంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**కళ్యాణం జరిపించిన వేద పండితులు**

**భక్తులతో కిక్కిరిసిన దేవాలయాలు**

**తుంగతుర్తి, మార్చి 27, (ప్రజా జ్యోతి):**



తుంగతుర్తి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో తో పాటు పలు గ్రామాల్లో ఆలయ కమిటీలు, గ్రామ సర్పంచ్ ల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సీతారాముల కళ్యాణం జరిపించారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు కిట కిట లాడాయి. వేడుకల సందర్భంగా ఆలయాలను సుందరంగా తీర్చిదిద్దారు. మామిడి ఆకులతో, స్వాగత తోరణాలతో విద్యుత్ దీపాలతో ఆలయాలను అలంకరించారు. సీతారాముల కళ్యాణం కోసం ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా చూసి ఆలయాలకు తీసుకువచ్చారు. అనంతరం మధ్యాహ్నం



బాజా భజంత్రీల తో వేదమంత్రోచ్చారణల మధ్య ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి సీతారాముల కళ్యాణాన్ని కనులారా చూసి తరించారు. ఈ మేరకు భక్తులు సీతారాములకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయాల పురోహితులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కనకదుర్గమాత ఆలయంలో సీతారాముల కళ్యాణం

**ఆలేరు మార్చి 27 ప్రజా జ్యోతి**


యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల వారి కళ్యాణం కనకదుర్గ ఆలయంలో పురోహితులు బ్రహ్మశ్రీ ఆచార్య ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కళ్యాణాన్ని వీక్షించారు. తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఐడియా శ్రీనివాస్, శ్రీరామనవమి ఉత్సవ కమిటీ కన్వీనర్ సంతోష్, ఉత్సవ కమిటీ కో కన్వీనర్ సముద్రాల రవి, దుర్గామాత గుడి చైర్మన్ హరినాథ్, కమిటీ సభ్యులు సందీప్ ,ప్రసాద్ ,సంతోష్ ,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



# న్యూ బచ్ పన్ స్కూల్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు

**ఆలేరు మార్చి 27 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో న్యూ బచ్పన్ స్కూల్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి పండుగ వేడుకలను కరస్పాండెంట్ ప్రశాంతు ప్రధానోపాధ్యాయులు శ్రీవిని, శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరై ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎజాస్, నాయకులు బీజాన భాస్కర్, మాజీ ఎంపీపీ అశోక్, మాజీ ఎంపీటీసీ ఆరే ప్రశాంత్, ఉపాధ్యాయులు లక్ష్మీ, సాగర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిగొండ శ్రీకాంత్ ,మల్లెల శ్రీకాంత్, జట్ట సిద్దులు, శ్రీనివాస్ ,మార్క్ ,మహేష్ ,భాస్కర్ ,రాము తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సీతారాముల కల్యాణోత్సవం



**తుంగతుర్తి, మార్చి 27,(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని వెంపటి గ్రామంలోని పాటిమీది ఆంజనేయస్వామి గుడిలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవం ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి ఆలయం లో సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ విగ్రహాలను విగ్రహ దాత దేశ బోయిన కిరణ్– హర్షిత దంపతులు ఆలయానికి అందజేయగా శాస్త్రోక్తంగా ప్రతిష్ఠాపన చేసి కళ్యాణోత్సవం నిర్వహించారు. ప్రత్యేక పూజలు, మంగళవాయిద్యాల మధ్య సీతారాముల దివ్య కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించగా, భక్తులు పెద్ద ఎత్తున హాజరై భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణంలో కళకళలాడింది.

# రాములోరి ఆశీస్సులతో రాష్ట్ర సుభిక్షంగా ఉండాలి:నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం

## -నిడమనూరులో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు..

నిడమనూరు,మార్చి 27(ప్రజాజ్యోతి) : నిడమానూరు మండలంలో వివిధ గ్రామాల్లో శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం రామాలయాలలు భక్తులతో కిటకిటలాడాయి . ఈ సందర్భంగా మండలంలోని రాజన్నగూడెం,శాఖాపురం,పార్వతీపురం,తుమ్మడం, నిడమనూరు సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు పాల్గొని పండితుల వద్ద





నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం ఆశీర్వాదం తీసుకోని సీతారామచంద్ర స్వామికి ప్రత్యేక పూజలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండలాల్లో,గ్రామాల్లో ప్రజలందరూ ఆ సీతారాముల వారి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నారు .
పాడిపంటలతో రైతులు ఆనందంగా వర్ధిల్లాలని అందుకే ప్రత్యేక పూజలు నిర్వహించాలని తెలిపారు. పలు గ్రామాలల్లో ఆలయ కమిటీ వారు చైర్మన్ అంకతి సత్యంను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా స్వామి వారి దివ్వెనలు నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం కోరారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో భక్తులు సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యుత్ కార్యదర్శి యడవెల్లి వల్లభ్ రెడ్డి,ముప్పారం వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ యడవెల్లి విజయ్ కుమార్ ,మాజీ జెడ్పీటిసి రామేశ్వరి మట్టారెడ్డి, ఉట్కూరు మాజీ సర్పంచ్ విజయ్, ముంగి శివమారయ్య,కేశబోయిన జానయ్యగౌడ్,మేరెడ్డి వెంకట్ రెడ్డి,మేరెడ్డి విక్రమ్ రెడ్డి,మేరెడ్డీ వెంకట్ రాహుల్, చెర్క శ్రీను,శంకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేరెడ్డి ధర్మా రెడ్డి, జైపాల్ రెడ్డి ,రాజన్నగూడెం మాజీ ఎంపిటిసి మజ్జిగపు లక్ష్మీ వెంకట్ రెడ్డి, రాజన్నగూడెం సర్పంచ్ పాక లింగయ్య,శాఖాపురం సర్పంచ్ చేకూరి సూరయ్య,ఉప సర్పంచ్ దేవి రెడ్డి నాగిరెడ్డి,మజ్జిగపు దయాకర్ రెడ్డి,మండలి రవి,జంగిలి నర్సింహా దంపతులు,జంగిలి జంగిలి కోటయ్య దంపతులు,జంగిలి గంగరాజు దంపతులు,వివిధ గ్రామస్థులు మేరెడ్డి వెంకటరమణ ,బారెడ్డి యాదగిరి రెడ్డి ,లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, అనుషారెడ్డి,పూజారీ మోహన్ శర్మ, శ్రీనివాస్ శర్మ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు ,పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందిన రామాంజనేయ యుద్ధం పౌరాణిక నాటకం

**పాలకీడు మార్చి 27,( ప్రజా జ్యోతి ):**

పాలకీడు మండలంలోని జాన్ పహాడ్ గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా గురువారం రాత్రి 8 గంటలకు తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ వారి సౌజన్యంతో వెంకటేశ్వర కళా నాట్య మండలి వారిచే సీనియర్ కళాకారులతో పాలకీడు మండల పౌరాణిక కళాకారుల సంఘం అధ్యక్షుడు షేక్ ముస్తఫా దర్శకత్వంలో రామాంజనేయ యుద్ధం పూర్తి నాటకం గొప్ప ఉచిత పౌరాణిక నాటకం రాత్రి ప్రదర్శించారు. ఈ నాటికను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యన్ వి సుబ్బారావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంతరించి పోతున్న కళలను మళ్ళీ ఈనాడు బ్రతికిస్తున్నందుకు కళాకారులందరికీ నా కృతజ్ఞతలని నాకు




చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ఇట్టి నాటికను చూడటానికి చుట్టు ప్రక్కల ఉన్న కళాకారులు కళాభిమానులు కలపోషకులు తెలంగాణ రాష్ట్ర కళాకారులే కాకుండా ఆంధ్రప్రదేశ్ నుండి కూడా పెద్ద ఎత్తున హాజరై నాటికను తిలకించారు. ముఖ్యంగా ఈ నాటకంలో వారు సీనులో శ్రీ రాముడుగా నటించిన జాన్ పహాడ్ గ్రామానికి చెందిన షేక్ ముస్తఫా ఆంజనేయుడు పాత్ర పోషించిన ఎల్లంపల్లి గ్రామానికి చెందిన కొడవతి రామ కోటయ్య యుద్ధ సీను అందరిని అలరించింది. ఇట్టి నాటికలోని పాత్రధారులు తాయ సైదులు, యడ్లపల్లి శ్రీనివాస్ చౌదరి, రూపావత్ వెంకట్రామ్, బొమ్మకంటి నాగరాజు,పిట్టల శ్రీను, పేరూరి సైదులు, తదితరులు పాలుగోన్నారు.

# కోదాడ నియోజకవర్గ పాస్టర్ల ఆధ్వర్యంలో అనంతగిరి మండల పాస్టర్ నూతన కమిటీ ఎన్నిక

## అనంతగిరి మండల కమిటీ అధ్యక్షులుగా పాస్టర్ ఈ రాజేష్

**అనంతగిరి మార్చ్ 27 (ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం పాలవరం గ్రామంలో కర్మల్ ప్రార్థన మందిరం ఆవరణంలో కోర్ కమిటీ చైర్మన్ రేవరెండ్ డాక్టర్ శ్రావణ్ కుమార్ డిసిప్లేన్ కమిటీ చైర్మన్ రెవరెండ్ డాక్టర్ వి యేసయ్య నియోజకవర్గ అధ్యక్షులు రామారావు వైస్ చైర్మన్ గుడిబండ ఏసయ్య గార్ల ఆధ్వర్యంలో ఈ కమిటీని నిర్వహించారు ఈ కమిటీలోని సుమారుగా 100 మంది పాస్టర్లు హాజరై దేవుని సువార్త తెలియచెప్పుకుంటూ ఈ కమిటీలోని ప్రతి ఒక్కరూ దేవుని మార్గంలో క్రమముగా ప్రతి ఒక్క పాస్టరు నడుచుకోవాలి దేవుని సువార్తికులు అందరూ ఒకరికి ఒకరు సహాయపడే రీతిగా ముందుకు కొనసాగాలని పాస్టర్ లందరూ కొద్దిసేపు మందిరంలో ప్రార్థన చేసుకొని ఒకరికొకరు మాట్లాడుకుని మండల అధ్యక్షులు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ



వర్కింగ్ చైర్మన్గా శ్రీనివాస్ గౌడ్ చీప్ కోఆర్డినేటర్ గా రూపుస్ నాయక్ ఎన్నికయ్యా అదే రీతిగా అనంతగిరి మండల కమిటీ అధ్యక్షులుగా పాస్టర్ ఈ రాజేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పాస్టర్ జాన్ వెస్లీ ఉపాధ్యక్షులుగా పాస్టర్ ఏ ఆదాము కార్యదర్శిగా పాస్టర్ సామ్యూల్ కిరణ్ సహాయ కార్యదర్శి పాస్టర్ రవి కోశాధికారిగా పాస్టర్ బాబురావు జాయింట్ కోశాధికారిగా పాస్టర్ విజయ్ చీప్ కోఆర్డినేటర్ గా వై ప్రకాష్ ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ వై లాల్ బహుదూర్ సత్యం జయరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అదే రీతిగా ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ అన్ని మండలాల అధ్యక్షులు పాస్టర్లు రమేష్ కొర్నిల్ బాబు యేసురత్నం, దానియేలు,గాబ్రియేలు, సిల్వరాజు, పాలుచారీ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా సీతారాముల కళ్యాణం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 27 (ప్రజాజ్యోతి):శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని విద్యా నగర్ లో గల బేబీ మూన్ స్కూల్ వద్ద సీతారాముల కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు.శ్రీ సీతారామ వసంత కళ్యాణ మహోత్సవ 29వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణ మంటపంపై రాములోరి కళ్యాణాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ వేడుకల్లో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి అంజద్ అలీ, కౌన్సిలర్లు గునగంటి హేమ సతీష్, గండూరి పావని కృపాకర్,డాక్టర్ రామ్మూర్తి, దిలీప్ రెడ్డి, రాజేష్ రెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, పిసిసి ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చింతమల్ల రమేష్, మాజీ కౌన్సిలర్లు గుణగంటి రాములు, కక్కిరేణి శ్రీనివాస్,ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు పెద్దిరెడ్డి రాజా,అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీనివాస్ రెడ్డి,కోశాధికారి రాచకొండ శ్రీనివాస్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పెద్దగూడెంలో శ్రీరామ కళ్యాణం

**భూదాన్ పోచంపల్లి, మార్చి 27 (ప్రజాజ్యోతి):**

మండలంలోని పెద్దగూడెం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో జరుగుతున్న 40వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీరామనవమి సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు గ్రామంలోని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. దేవాలయ పరిసరాలు పండుగ వాతావరణంతో కళకళలాడగా, భక్తులు భక్తి శ్రద్ధలతో కార్యక్రమాలను నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫకీరు లతా నర్సిరెడ్డి, ఫకీరు మల్లారెడ్డి, ఏలూరు బాల్ రెడ్డి, మన్నెం ప్రభాకర్ రెడ్డి, చింతల వెంకటరెడ్డి కళ్యాణకర్తలుగా వ్యవహరించారు. ఉప్పల శేఖర్ రెడ్డి, నాయకులు కందాల యాదిరెడ్డి, గట్టు రాంరెడ్డి, ఫకీరు యాదిరెడ్డి, గుడి కమిటీ చైర్మన్ ఆడకు కృష్ణ, కొంగరి సాయి కిరణ్



రెడ్డి, ధన రెడ్డి లక్ష్మారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కాసుల శ్రీధర్, ముత్యాల వెంకటేశ్వర్, బాలు, అరుణ్ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే దేశాభివృద్ధి... అల్లంపల్లి రోజా కృష్ణ

నిడమానూరు,మార్చి 27(ప్రజాజ్యోతి):గ్రామాల అభివృద్దే



దేశాభివృద్ధి ముప్పారం గ్రామ పంచాయతీ సర్పంచ్ అల్లంపల్లి రోజా కృష్ణ అన్నారు.శుక్రవారం ముప్పారం గ్రామంలో రూ.15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులు ముప్పారం సర్పంచ్ ఆలంపల్లి రోజా కృష్ణ ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ది లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో మేరెడ్డి వెంకటరమణ, భాస్కరి నారాయణ,ఉప సర్పంచ్ గణపురం కొండలు, శివాలయం చైర్మన్ శెట్టి వీరేశం, రాజయ్య, రాంబాబు, కోటయ్య, రాజేందర్, అశోక్, నరసయ్య , వెంకన్న లింగయ్య, యాదయ్య, లక్ష్మయ్య, నాగరాజు, శ్రీను , సీనియర్ నాయకులు ,తదితరులు, పాల్గొన్నారు.

## తూర్పు గూడెం రాజరాజేశ్వరి ఆలయంలో సీతారాముల కళ్యాణం



**ఆలేరు మార్చి 27 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని తూర్పు గూడెం రాజరాజేశ్వరి ఆలయంలో సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ అర్చకులు సుధాగాని సూర్యం శ్రీవాణి,ఐ వీ ఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్,భక్తి రత్న అవార్డు గ్రహీత డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వావి ఈ కార్యక్రమంలో నరేందర్ గౌడ్ మంజుల, చంద్రమౌళి, సుమలత, శ్యామల,గోపికృష్ణ లావణ్య కుటుంబ సభ్యులు,భువనగిరి భక్త బృందం,పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

హాలియా,మార్చి27(ప్రజా జ్యోతి)

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వీధుల్లో చెత్త వేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని



ఎనమిదవ వార్డు కౌన్సిలర్ గౌహర్ జబీన్ మజహర్ వార్డు ప్రజలకు సూచించారు. శుక్రవారం ఉదయం వార్డులో. పారిశుధ్య పనులను పరిశీలించి డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను మున్సిపల్ సిబ్బందితో కలిసి తొలగించారు.ఈ సందర్భంగా ఇండ్లల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు.పాడైన నల్లాలకు ట్యాప్ లను ఏర్పాటు చేయమని సిబ్బందిని ఆదేశించారు.

## చౌటుప్పల్‌లో వైభవంగా సీతారాముల కల్యాణం

**- భక్తిశ్రద్ధలతో వేడుకలు... భారీగా తరలివచ్చిన జనసందోహం**

**- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి దంపతులు**

**చౌటుప్పల్, మర్చి 27 ( ప్రజా జ్యోతి )**



శ్రీరామనవమి సందర్భంగా చౌటుప్పల్ పట్టణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో శ్రీ సీతారామచంద్ర స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని దర్శించుకుని పుణ్యఫలాలు పొందారు. కల్యాణ వేదికను పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించగా, ఆ పరిసరాలు భక్తి పరిమళంతో నిండిపోయాయి.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఆయన సతీమణి లక్ష్మి ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. భక్తుల మధ్య ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఈ కార్యక్రమంలో వారు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అంతకుముందు స్థానిక ఆలయంలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, వేద మంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి, లింగోజీగూడెం గ్రామాల్లో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లోనూ వారు పాల్గొని భక్తులతో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెలికంటి సత్యం, జాజుల శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు బొబ్బిల్ల మురళి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్‌గౌడ్, వైస్ చైర్మన్ గోశిక వినయ్‌కుమార్, కౌన్సిలర్లు పిల్లలమర్రి మధుసూదన్, రాకేష్‌రెడ్డి, జ్యోతి, వాణి, ఉమామహేశ్వరి, పాక చిరంజీవి, బుడ్డ సురేష్, రమ్య, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కాలనీలో రేషన్ షాప్ ప్రారంభం

**ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

**ఆలేరు మార్చి 27 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో బీసీ కాలనీలో రేషన్ షాపును ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శుక్రవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీ కాలనీ ప్రజలకు ప్రభుత్వ వృద్ధాప్య వితంతు పెన్షన్లను కూడా కాలనీలోనే నెలలో కొన్ని రోజులు ఇవ్వడానికి సంబంధిత అధికారులకు చెప్పడం జరిగిందన్నారు. అదేవిధంగా వాటర్ ఫిల్టర్ ఏర్పాటుకు తొందర్లోనే సహకరిస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు ఎజాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎస్ విజయకుమార్, మల్లెల శ్రీకాంత్ ,సిద్ధులు, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు



# అంబరాన్నంటిన శ్రీరామనవమి వేడుకలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 27 (ప్రజాజ్యోతి):



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆరో వార్డు దాసాయిగూడెం, శాంతి నగర్, హనుమాన్ నగర్, గిరి నగర్ లో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని గురువారం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణాన్ని లోక కళ్యాణార్థం వేద మంత్రోత్సణల మధ్య శాస్త్రోక్తంగా కనుల పండువగ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు కౌన్సిలర్ చిలుమల సునీల్ రెడ్డి, దాసాయిగూడెం ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ మహేష్ రెడ్డి, కార్యదర్శి సైదిరెడ్డి, కట్కూరి చంద్రారెడ్డి, బానోతు కిషన్ దంపతులు, శ్రీరామ గిరి నగర్, హనుమాన్ నగర్, శ్రీరామనవమి ఉత్సవ కమిటీ సభ్యులు తెప్పలి మధు, పొదిల శ్రీకాంత్, నాయని శ్రీనివాసరావు, పొదిల సతీష్, తెప్పలి సత్యనారాయణ,బక్క చిన్న కొండయ్య, నాయని వెంకటనారాయణ,శాంతి నగర్ శ్రీ అభయాంజనేయ స్వామి కోదండ రామచంద్ర స్వామి ఆలయం చైర్మన్ కొత్త రామ నరసయ్య,ఆండాలు,కొత్త పవన్ కుమార్,అర్చకులు వినోద్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# పంచముఖ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ఆవిష్కరణ



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 27(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో గల రామాలయంలో శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారామచంద్ర స్వామి వారి వసంత కళ్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడంతో పాటు పంచముఖ ఆంజనేయ స్వామి వారి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం సీతారామచంద్ర స్వామి వారి వసంత కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. సాయంత్రం స్వామివారి శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయం కమిటీ వారు మాట్లాడుతూ దాతల సహకారంతో రెండు నెలల్లోనే దేవాలయ ఆధునీకరణతో పాటు పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ వేడుకల నిర్వహణకు సహకరించిన దాతలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది,వైస్ ఛైర్మన్ ఎండీ. షఫీ వుల్లా,కౌన్సిలర్ బైరబోయిన శ్రీదేవి శ్రీనివాస్,దేవాలయ గౌరవ అధ్యక్షులు మీలా మహదేవ్,అధ్యక్షులు గుండా శ్రీధర్,ప్రధాన కార్యదర్శి ఉప్పల సత్యనారాయణ, కోశాధికారి మానస్ స్వర్ణ సింగ్,రాచర్ల కమలాకర్,కక్కిరేణి చంద్రశేఖర్, చల్లా లక్ష్మీకాంత్, బొజ్జ లక్ష్మయ్య, కృష్ణ, వినయ్,జానీ,గుండా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరి పాటించాలి

**– కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి.**

చిలుకూరు మార్చి 27:( ప్రజా జ్యోతి )



మండల కేంద్రంలోని కోదాడ హుజూర్నగర్ జాతీయ రహదారిపై స్థానిక ప్రజలకు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగినది. కార్యక్రమం నందు డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రోడ్డు ప్రమాదాలు నివారించటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా, డిఎస్పీ మాట్లాడుతూ, వాహనాలపై వాహన సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఎక్కవద్దని ప్రమాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. రహదారులపై పెద్ద వాహన డ్రైవర్లు అత్యంత బాధ్యతగా వ్యవహరించాలని రోడ్డుపై పరిస్థితులను అంచనా వేయాలని చుట్టూ గమనిస్తూ ఉండాలని కోరారు. ప్రజలకు వాహనదారులకు అసౌకర్యం కలిగించకుండా నిదానంగా వాహనాలు నడపాలని తెలిపారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నీలపరాదని దీనివల్ల ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోతారని గుర్తు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్ల అవగాహన లేక వాహనాలు వేగంగా నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని క్షతగాత్రులు అవుతున్నారని మృత్యువాత పడుతున్నారని అన్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని కార్లు ఇతర పెద్ద వాహనాల్లో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని కోరారు. ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలకు బారి నుండి రక్షణ పొందవచ్చు అని అన్నారు. రోడ్డు భద్రతా ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు ఈ.కార్యక్రమంలో, స్థానిక ఎస్సై హనుమాన్ నాయక్ పోలీస్ సిబ్బంది స్థానిక పౌరులు పాల్గొన్నారు.

# భక్తుల హృదయాల్లో వెలిగిన ఆధ్యాత్మిక దీపం... ఘనంగా పోచంపల్లి వ్యాప్తంగా శ్రీరామనవమి ఉత్సవం

భూదాన్ పోచంపల్లి, మార్చి 27 (ప్రజాజ్యోతి):

పట్టణ కేంద్రంలో మరియు మండల పరిధిలోని గ్రామాల్లో ఎంతో అద్భుతంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరుపుకోవబడింది. వేద పండితుల మంత్రోచ్చారణలతో శాస్త్రోక్త అభిషేకం జరుగుతూ, అంగరంగ వైభవంలో మంగళ వాయిద్యాల ధ్వనుల మధ్య కళ్యాణం కన్నులకు పండుగలా నిలిచింది. ఆలయ కమిటీలు, మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, భక్తుల కోసం ప్రతీ ఏర్పాటును జాగ్రత్తగా చూసుకున్నారు. భక్తులు స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తూ, తమ ఆత్మీయ భక్తిని చాటారు. భక్తుల సానుకూల ప్రతిస్పందనతో ఆలయం “జై శ్రీరామ్” నామ ధ్వనులతో మార్మోగుతూ, ప్రతి క్షణం భక్తి ఉల్లాసంతో నిండిపోయింది. భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందుతూ, తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాలు పొందటం ద్వారా ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు. ఈ దివ్య కల్యాణోత్సవం పట్టణానికి, గ్రామానికి ఒక ఆధ్యాత్మిక పండుగగా నిలిచి, ప్రతి హృదయంలో భక్తి మరియు విశ్వాస ప్రవాహాన్ని నింపింది. అనంతరం గ్రామ పురవీధుల్లో స్వామివారి రథం ఊరేగింపు ఘనంగా జరిగింది, భక్తుల హృదయాల్లో ఉల్లాసాన్ని నింపింది.



# రైతు కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్థుల ధర్నా రాస్తారోకో

**విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి.**

**రైతుల ప్రాణాలు పోతే తప్ప పట్టించుకోరా?**

**విద్యుత్ ఏ ఈ లైన్ మెన్ ల పై కేసు నమోదు చేయాలని డిమాండ్.**

నాగారం మార్చి 27 ప్రజా జ్యోతి.

నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామ పంచాయతీ కి చెందిన రైతు కన్నెబోయిన యాదయ్య (56) గురువారం విద్యుత్ షాక్ తో మృతి చెందగా ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ గ్రామస్తులు శుక్రవారం ఉదయం జనగామ సూర్యాపేట ప్రధాన రహదారి పై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి అయింది అని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన రైతు పొలం దగ్గర విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేసి నూతన విద్యుత్ లైన్ మంజూరు చేయాలని కోరుతూ ఇప్పటి వరకు 15 సార్లు డిడి లు చెల్లించమని వాపోయారు. నూతన విద్యుత్ లైన్ మంజూరు చేసి ఉంటే రైతు ప్రాణాలతో ఉండే వాడని అన్నారు. విద్యుత్ శాఖ లో పైసలు ఇస్తే త్వరగా పనులు చేస్తున్నారు పైసలు ఇవ్వకుంటే పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ ఏ ఈ ఒక ప్రవేట్ వ్యక్తి నీ హెల్పర్ గా నియమించుకుని వసూళ్లకు పాల్పడుతున్నాడు రైతులు ఆరోపిస్తున్నారు. గతంలో అనేకమార్లు విద్యుత్ మార్చాలని ఫిర్యాదు చేసిన ఏ ఈ లైన్మెన్లు కు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విద్యుత్ లైన్ కి ఇవ్వడంతో రైతు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ప్రాణాలు అంటే అధికారులకు అంత అలుసా అని ప్రాణాలు పోతే తప్ప అధికారులు స్పందించరా అంటూ మండిపడ్డారు. నిర్లక్ష్యంగా వ్యవహరించి రైతు ప్రాణాలు పోవడానికి కారణమైన విద్యుత్ ఏఈ లైన్మెన్ పై కేసు నమోదు చేయాలని రైతుల డిమాండ్ చేశారు. రాస్తారోకో సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై చిరంజీవి అక్కడికి చేరుకొని రైతులకు నచ్చ చెప్పడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో రైతులు కే అంజయ్య కె రామ్మూర్తి వెంకన్న ఇస్తారీ వీరయ్య రమేష్ భయ్యన్న లింగయ్య నాగరాజు లింగమల్లు మహేష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# మోత్కూర్‌లో ఘనంగా శ్రీ రామ నవమి వేడుకలు -- భక్తుల సందడి



**మోత్కూరు మార్చి 23 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీలో శ్రీ రామ నవమి పర్వదినం సందర్భంగా శ్రీ రాముల వారి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకెళ్లగా, భక్తులు భారీగా తరలి వచ్చి హారతులు ఇస్తూ భక్తి పరవశంలో మునిగిపోయారు. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు పోన్నె బోయిన రమేష్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరేగింపులో పాల్గొని భక్తులతో కలిసి స్వామి వారి ఆశీస్సులు పొందారు. డప్పులు, మంగళ వాద్యాల నడుమ సాగిన ఈ ఊరేగింపు గ్రామ వీధులన్నింటిని సందడి చేసింది. చిన్నా పెద్దా తేడా లేకుండా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని “జై శ్రీరామ్” నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువకులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ రామ నవమి వేడుకలను విజయవంతం చేశారు.

# ఘనంగా సీతారామ కళ్యాణోత్సవాలు

### పలుచోట్ల కళ్యాణోత్సవాలకు హాజరైన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి

**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 27, (ప్రజాజ్యోతి) : శ్రీ సీతారామ కళ్యాణోత్సవాలు శు




క్రవారం మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం తో పాటు, గుడిమల్కాపురం, సర్వేల్, అల్లం దేవి చెరువు, రాజన్న బావి, మల్లారెడ్డిగూడెం, గుజ్జ, పుట్టపాక, జనగాం, వావిళ్ళపల్లి, రాచకొండ తోపాటు పలు గ్రామాలలో సీతారామ కళ్యాణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కళ్యాణ్ ఉత్సవాలలో గ్రామ సర్పంచులు, పాలకవర్గ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున కళ్యాణ ఉత్సవాలలో పాల్గొని పరవశించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి దంపతులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చలమల కృష్ణారెడ్డి లు పలు గ్రామాలలో జరిగిన కళ్యాణోత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.




# కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కల్యాణం మహోత్సవం..

**నూతనకల్.. మార్చి 27 (ప్రజా జ్యోతి):**



శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని మండల కేంద్రముతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శుక్రవారం కన్నుల పండుగగా నిర్వహించారు.శ్రీరామనవమి పర్వదిరాన్ని పురస్కరించుకొని తెలంగాణలోని రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన మిర్యాల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం,నూతనకల్ శ్రీ పార్వతి సమేత శంభులింగేశ్వర స్వామి ఆలయం,తాళ్లసింగారం, యడవల్లి,వెంకేపల్లి,ఎర్ర పహాడ్, బిక్కుమల్ల,పెదనెమిల,దిర్శన పల్లి గ్రామాలతో పాటు ఆయా గ్రామాలలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించేందుకు ఆలయ కమిటీలు ఆలయాలను, కళ్యాణమంటపాలను విద్యుత్ కాంతులతో, పూల మాలలతో సుందరంగా ముస్తాబు చేశారు. ఆలయ పూజారులు, పురోహితులు శ్రీ సీతారాముల కళ్యాణాన్ని సాంప్రదాయబద్ధంగా వేద మంత్రోచ్చరణలతో నిర్వహించారు.కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు ఆలయాలకు భక్తజనం పోటెత్తారు. శ్రీరామ నామ స్మరణతో ఆలయాలు మారు మ్రోగాయి.అనంతరం భక్తులకు బెల్లం పానకం, తీర్థప్రసాదాలు అందజేయడంతో పాటు అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమాలలో సర్పంచులు గూగులోత్ కృష్ణా నాయక్ అనంతల శ్రీను, మహేశ్వరం మల్లికార్జున్, చురుకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి గాడిదల లింగరాజు జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ జటంగి సరిత కృష్ణ యాదవ్ జయ కుమార్ పాండవుల లింగన్న రామ సహాయం మమత తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఆలయ కమిటీలు చైర్మన్ లు, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు, భక్త ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో సీతారాముల కళ్యాణం

నార్కట్ పల్లి, మార్చి 27( ప్రజా జ్యోతిఊ: పవిత్రమైన శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నార్కట్ పల్లి మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలోని శుక్రవారం శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులుప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో స్వామివార్లను దర్శించుకున్నారు.నార్కెట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ బిఎంపీపీ పబ్బతిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ




ఎంపిటిసి కోమటిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బొడిగె నర్సింహా గౌడ్, సబ్ రిజిస్టర్ కోమటి రెడ్డి వేణుగోపాల్ రెడ్డి బ్రాహ్మణ వెల్లంల సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, ఉపసర్పంచ్ నల్లబోతు సత్తయ్య,గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాపతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా రాములోరి కళ్యాణం


### - పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించిన మున్సిపల్ చైర్మన్ దంపతులు

**హాలియా,మార్చి27(ప్రజా జ్యోతి)**

మండల పరిధిలో శ్రీరామనవమి వేడుకలు శుక్రవారం అట్టహాసంగా జరిగాయి.ఉదయం నుంచే రామాలయాలో భక్తుల జైశ్రీరామ్ నినాదాలతో మారు మోగాయి.ఈ నేపథ్యంలోనే హాలియా మున్సిపాలిటీ తో పాటు అనుముల ఇబ్రహీంపేట కొత్తపల్లి గ్రామాలలోని రామాలయలలో సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత అంగరంగ వైభవంగా కన్నుల పండువగా జరిగింది.హాలియా పట్టణంలో కళ్యాణానికి మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు తలంబ్రాలు అందజేశారు.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అభిజిత్ లగ్నంలో సీతాదేవికి శ్రీరామ చంద్రమూర్తిచే మాంగళ్య ధారణ జరిపించారు.సీత రాముల కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు పట్టణ ప్రజలు భక్తులు రాజకీయ నాయకులు పార్టీలకు అతీతంగా తరలివచ్చారు.భక్తి పరవశంతో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని వీక్షించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదం వడపప్పు బెల్లం స్వీకరించారు.దీంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ రామాలయ చైర్మన్ మేడేపల్లి మోహన్ రావు,చిట్టిప్రోలు యాదగిరి,చిన నారాయణ, కౌన్సిలర్లు



చెరుపల్లి ముత్యాలు నకిరేకంటి అన్నపూర్ణ సైదులు, చిట్టిప్రోలు శ్రీదేవి కరుణాసాగర్, కొమ్మనబోయిన శేఖర్,కుకడాల ఆంజనేయులు,వర్కాల శ్రీనివాస్ రెడ్డి,పాంపాటి శ్రీనివాస్,వెంకట్ నారాయణ రెడ్డి,వర్కాల సుధాకర్ రెడ్డి,చిట్టిప్రోలు శ్రీనివాసులు,గడ్డం రమణయ్య ఆంజనేయులు, ఎడవల్లి రాంబాబు భక్తులు పాల్గొన్నారు.



# కోదాడ మండలంలో మిన్నంటిన రామనామ స్మరణ

## భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణోత్సవాలు

## ద్వారకుంట, రెడ్లకుంట గ్రామాల్లో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

## కనులవిందుగా సాగిన జగదభిరాముడి కళ్యాణం,భక్తుల కోలాహలం

## అన్నదానం మహాదానమన్న కోదాడ రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి

## భారీ సంఖ్యలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు మరియు భక్తులు

**కోదాడ రూరల్, మార్చి 27 (ప్రజా జ్యోతి):**

కోదాడ మండల వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా, భక్తిప్రపత్తుల మధ్య జరిగాయి. మండలంలోని ప్రతి గ్రామం రామనామ స్మరణతో మారుమోగింది. ముఖ్యంగా ద్వారకుంట, రెడ్లకుంట గ్రామాల్లోని రామాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సీతారామచంద్రమూర్తి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆధ్యాత్మిక



వాతావరణం నెలకొంది.

**ద్వారకుంటలో ఆధ్యాత్మిక శోభ:**

కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీగణపతి పార్వతీ చంద్రమౌళీశ్వర సీతారామచంద్ర స్వామి దేవాలయ ఆవరణలో పాలకవర్గ కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సీతారాముల కళ్యాణం కనులవిందుగా సాగింది. ఈ సందర్భంగా గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు భారీగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అదేవిధంగా ద్వారకుంటలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో కూడా వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలకి సురేష్, దేవాలయ చైర్మన్ పుల్లయ్య, ఉపసర్పంచ్ పత్తిపాక పార్వతి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, రమేష్, మల్లేశ్వర రావు, సంతోష్, రాంబాబు, సుబ్బారావు, నారాయణ, బాలక్రిష్ణ తదితరులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

**రెడ్లకుంటలో అన్నదాన మహోత్సవం:**

రెడ్లకుంట గ్రామంలోని రామాలయ ఆవరణలో దేవాలయ చైర్మన్ సాదినేని అప్పారావు ఆధ్వర్యంలో సీతారామచంద్రస్వామి కళ్యాణం కనులవిందుగా జరిగింది. కళ్యాణం అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కోదాడ రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అన్నదానం చేయడం మహాదానమని, ఆకలితో





ఉన్నవారికి అన్నం పెట్టడం అత్యంత పుణ్యకార్యమని కొనియాడారు. భక్తిభావంతో పాటు ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగవరపు లక్ష్మణరావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, అన్నదాత మల్లెల శ్రీనివాస్ రావు, సర్పంచ్ కుటుంబరావు, ఉపసర్పంచ్ మల్లెల ప్రసాద్, మాజీ ఎంపిపి మల్లెల రాణి బ్రహ్మయ్య, మాజీ పీఏసిఎస్ చైర్మన్ నంబూరి సూర్యం, సీనియర్ నాయకులు కనగాల నాగేశ్వరరావు, మల్లెల పుల్లయ్య తదితర ముఖ్య నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సీతారాముల కళ్యాణం అనంతరం భక్తులకు ప్రసాద వితరణ మరియు అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

# నాగయ్య గూడెం గ్రామంలో వైభవంగా సీతారాముల కళ్యాణం

మోతె, మార్చి 27( ప్రజాజ్యోతి )

మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కొండ లక్ష్మయ్య సార్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాములవారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. నరసింహాపురం రంగాపురం తండా గ్రామాలకు చెందిన భక్త జనం విశేషంగా అధిక సంఖ్యలో కళ్యాణ మహోత్సవంలో పాల్గొని శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. భజన బృందం గ్రామ పెద్దలు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్, వివిధ పార్టీల నాయకులు శ్రీ సీతారామచంద్ర ప్రభులవారి కళ్యాణ వేడుకలో పాల్గొని దైవ ఆశీర్వాదాలు పొందుకున్నారు.వేదమంత్రాల నడుమ కన్నుల పండుగ భక్తిశ్రద్ధలతో కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ సర్పంచ్ వేద పండితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సమ్మర్‌లో విద్యార్థుల “కొత్త అడుగులు”

## విద్యార్థులు సమ్మర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**భూదాన్ పోచంపల్లి, మార్చి 27 (ప్రజాజ్యోతి):**

విద్యార్థులు, యువతరం రాబోయే సమ్మర్ సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం ఇప్పుడు అత్యవసరం. సాధారణంగా సమ్మర్ సెలవుల్లో సమయం వృథా అవుతుందని భావించేవారు. అయితే ఈసారి పరిస్థితి భిన్నంగా ఉంది. యువతరం ఇప్పటికే ఆలోచనల్లో మార్పు చూపిస్తూ, సమ్మర్‌ను సృజనాత్మక, అభివృద్ధి దిశలో వినియోగించుకునేందుకు ప్రయత్నిస్తోంది. విద్యార్థులు యోగ్, స్విమ్మింగ్, కరాటే, డ్యాన్స్‌తో పాటు తమకు నచ్చిన క్రీడలు, వ్యాయామం, కంప్యూటర్ కోర్సులు మరియు ఇతర క్రియాశీల కార్యకలాపాల్లో పాల్గొనడం ద్వారా తమ శారీరక, మానసిక సామర్థ్యాలను పెంపొందించుకోవచ్చు. నిపుణులు చెబుతున్నట్లుగా, ఈ వయసులో చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉండటం అత్యంత అవసరం. సమయాన్ని సద్వినియో గం చేసుకోవడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తు బలపడుతుంది. యోగ్, కరాటే, స్విమ్మింగ్ వంటి వ్యాయామాలు కేవలం శారీరక దృఢత్వమే కాక, మానసిక స్థిరత్వాన్ని కూడా పెంపొందిస్తాయి. అలాగే, డ్యాన్స్ వంటి సృజనాత్మక కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సామాజిక నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయి. నిపుణులు పేర్కొనడం ప్రకారం, పిల్లలకు నచ్చిన రంగాల్లో ప్రోత్సాహం అందించడం తల్లిదండ్రుల బాధ్యత. సమ్మర్ సమయాన్ని సరైన దిశలో వినియోగిస్తే, విద్యార్థుల మేధస్సు మరింత పదునుపడటంతో పాటు, భవిష్యత్తుకు దృఢమైన పునాది ఏర్పడుతుంది. అందుకే ప్రతి విద్యార్థి సమ్మర్‌ను సద్వినియోగం చేసుకుని, తన లక్ష్యాల వైపు ముందడుగు వేయడం అత్యంత అవసరం.

# జూదం ఆడుతున్న వ్యక్తులు అరెస్టు

## -12,000 రూపాయల నగదు,

## -3 స్మార్ట్ ఫోన్లు స్వాధీనం

## -హుజూర్ నగర్ ఎస్ ఐ మోహన్ బాబు

**హుజూర్ నగర్ మార్చి 27 (ప్రజా జ్యోతి)**

జూదం ఆడుతున్న వ్యక్తులను పట్టుబడి చేసి కేసు నమోదు చేసినట్లు హుజూర్ నగర్ ఎస్సై మోహన్ బాబు తెలిపారు.శు క్రవారం హుజూర్ నగర్ పట్టణ పరిధిలోని రామస్వామి గుట్ట ప్రాంతంలో రహస్యంగా పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై మోహన్ బాబు వారి సిబ్బందితో కలిసిరామస్వామి గుట్ట పరిసరాల్లో తనిఖీలు చేపట్టగా, కొందరు వ్యక్తులు గుంపుగా చేరి జూదం ఆడుతూ కనిపించారనీ వెంటనే వారిని చుట్టుముట్టి నిందితులను అదుపులోకి తీసుకొని వారి నుండి 12,000 రూపాయల నగదు, 3 స్మార్ట్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.పట్టణంలో చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

## బాధితులను కాపాడితే నగదు పారితోషికం:

## కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి

## రోడ్డు ప్రమాద సమాచారం ఇచ్చే వారికి పోలీసుల అండ వేధింపులు ఉండవని భరోసా

## కోదాడ డీమార్ట్ వద్ద 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' అవగాహన సదస్సు

## హెల్మెట్ ధరించడం ప్రాణ రక్షణకు మార్గం

## స్టేషన్‌కు రాకుండానే ఫోన్ ద్వారా ఎంక్వయిరీ

## ఆటో డ్రైవర్లు, డీమార్ట్ సిబ్బందికి సామాజిక అంశాలపై కీలక సూచనలు

**కోదాడ రూరల్, మార్చి 27 ( ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా పోలీసు యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 90 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం కోదాడ పట్టణంలోని డీమార్ట్ ఆవరణలో కోదాడ ట్రాఫిక్ ఎస్సై అంజిరెడ్డి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, డీమార్ట్ సిబ్బందికి, ఆటో డ్రైవర్లకు మరియు వినియోగదారులకు పలు సామాజిక అంశాలపై కీలక అవగాహన కల్పించారు.

**హెల్మెట్ ప్రాముఖ్యత మరియు రోడ్డు భద్రత:**

?సదస్సును ఉద్దేశించి డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ కేవలం జరిమానాల నుండి తప్పించుకోవడానికి మాత్రమే కాదని, అది మన ప్రాణాలకు రక్షణ కవచమని గుర్తు చేశారు. ఆటో డ్రైవర్లు కూడా అతివేగంతో ప్రయాణించకుండా, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రయాణికులను సురక్షితంగా చేరవేయాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు లోనై పెడదారిన పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై నిత్యం నిఘా ఉంచాలని, వారు ఎక్కడికి వెళ్తున్నారు, ఎవరితో స్నేహం చేస్తున్నారో గమనించాలని కోరారు.మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై ఇక నుంచి కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. "మీ పిల్లల చేతికి వాహనం ఇచ్చి వారి ప్రాణాలను ప్రమాదంలో పడేయకండి. రోడ్లపై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు కారణమైతే వాహనదారులతో పాటు వారి తల్లిదండ్రులను కూడా బాధ్యులుగా చేస్తాం" అని స్పష్టం చేశారు. ముఖ్యంగా డ్రగ్స్, గంజాయి వంటి వ్యసనాలకు యువత దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలని సూచించారు.సాంకేతికత పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని వ్యక్తులకు ఓటీపీ లు, బ్యాంకు వివరాలు చెప్పకూడదని, ఆన్‌లైన్ మోసాల బారిన పడి కష్టార్జితాన్ని పోగొట్టుకోవద్దని కోరారు. ఏదైనా సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు.

**బాధితులకు అండగా ఉంటే 'రివార్డ్' - వేధింపులు ఉండవు:**

?ఈ సందర్భంగా డీఎస్పీ గారు ఒక కీలకమైన విషయాన్ని ప్రజలకు తెలియజేశారు.రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను సకాలంలో ఆస్పత్రికి చేర్చి ప్రాణాలు కాపాడే 'గుడ్ సమారిటన్స్' కు ప్రభుత్వం మరియు పోలీసు శాఖ తరపున నగదు పారితోషికం అందజేస్తామని ప్రకటించారు.సమాజంలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు గంజాయి అమ్మకాలు, పేకాట, అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వ్యక్తుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని, వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. నేరరహిత సమాజం కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని పిలుపునిచ్చారు.

**పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన పని లేదు:**

ప్రమాద సమాచారం ఇచ్చే వారిని లేదా బాధితులను ఆదుకునే వారిని పోలీసులు ఎటువంటి ఇబ్బందులకు గురిచేయరని ఆయన హామీ ఇచ్చారు. సమాచారం ఇచ్చిన వారు పోలీస్ స్టేషన్‌కు వచ్చి గంటల తరబడి వేచి చూడాల్సిన అవసరం లేదని, కేవలం ఫోన్ ద్వారా మాత్రమే ప్రాథమిక విచారణ ఉంటుందని స్పష్టం చేశారు. ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు భయం వీడి మానవత్వంతో స్పందించి బాధితులను కాపాడాలని పిలుపునిచ్చారు.

**హెల్మెట్ నిర్లక్ష్యం వద్దు - ఉచిత వైద్యం: ఎస్సై అంజిరెడ్డి**

ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై అంజిరెడ్డి మాట్లాడుతూ,ద్విచక్ర వాహనదారులు "కొద్ది దూరమే కదా వెళ్తున్నాం" అని హెల్మెట్ పెట్టుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, రాంగ్ రూట్లో ప్రయాణించడం, ఇది ప్రాణాల మీదకు తెస్తుందని ఆవేదన వ్యక్తం



చేశారు. రోడ్డు ప్రమాదం జరిగిన విషయాన్ని సకాలంలో సమాచారం అందిస్తే, ప్రమాదానికి గురైన వ్యక్తికి అందుబాటులో ఉన్న ఆసుపత్రిలో ప్రభుత్వం ద్వారా రూ. 1,50,000 వరకు ఉచిత వైద్యం అందుతుందని కీలక సమాచారం అందించారు. త్వరలోనే ఏ ఏ ఆసుపత్రుల్లో ఈ సదుపాయం అందుబాటులో ఉందో ప్రజలకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్స్ బాల్తు శ్రీనివాస్, నరహరి, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ నిర్మూలన మరియు మహిళల భద్రత వంటి అంశాలపై కూడా ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. పెద్ద సంఖ్యలో డీమార్ట్ సిబ్బంది, వినియోగదారులు మరియు ఆటో డ్రైవర్లు ఈ సదస్సులో పాల్గొన్నారు.



# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రవేశ పరీక్షకు సర్వం సిద్ధం - ప్రిన్సిపల్ ఎండి ముజీబుద్దిన్

**మిర్యాలగూడ, మార్చి 27,( ప్రజాజ్యోతి ):**



మిర్యాలగూడ మండలం అవంతిపురం గిరిజన గురుకుల పాఠశాల (బాలురు) నందు మార్చి 29న నిర్వహించే ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపాల్ ఎండి ముజీబుద్దిన్ తెలిపారు. పరీక్ష ఆదివారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 12. 30 వరకు నిర్వహించ బడుతుందన్నారు. ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లు ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల వెబ్ సైట్ నందు అందుబాటులో ఉన్నాయని,దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ తమ హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకుని సకాలంలో పరీక్షకు హాజరు కావాలని విద్యార్థులకు సూచించారు.

# కొయ్యలగూడెంలో వైభవంగా సీతారాముల కల్యాణం

**- శ్రీరామ' నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం**

**చౌటుప్పల్, మార్చి 27 (ప్రజా జ్యోతి):**

కొయ్యలగూడెంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక రామాలయం ఆధ్యాత్మిక కాంతులతో మెరిసింది. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

ఆలయ ప్రాంగణంలో అర్చకుల వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ సీతారాముల కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తుల జయజయధ్వానాలతో ఆలయం మారుమోగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ



చైర్మన్ కొలను మధుసూదన్, ఆయన సతీమణి స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వారికి ఆశీర్వచనాలు అందజేశారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలు కిక్కిరిశాయి. 'శ్రీరామ' నామస్మరణతో ప్రాంతమంతా మారుమోగింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు తాగునీరు, ప్రసాదం, కూర్చునే సౌకర్యాలు కల్పించి విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సీతారామాంజనేయ స్వామి ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



# శ్రీ రాముడి వేషంలో... విద్యార్థులు సమాజ చైతన్యం



హాలియా,మార్చి 27(ప్రజా జ్యోతి)

పాఠశాలలో విద్యార్థులు విద్యను అభ్యసించడమె గాక సమాజాన్ని చైతన్యపరుస్తూ హాలియా పట్టణంలోని లక్ష్యా పాఠశాల విద్యార్థులు పలువురి మన్ననలు పొందుతున్నారు.శ్రీరామనవమి సందర్భంగా తిరుమలగిరి(సాగర్) మండల కేంద్రంలోని రామాలయంలో లక్ష్యా పాఠశాల విద్యార్థులు శ్రీరాముడు లక్ష్మణుడు ఆంజనేయుడు సీత లవుడు కుశుడి వేషధారణలో ప్రత్యక్షమై పలువురుని ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే అపార్థాలు రోడ్డు ప్రమాదాల పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నర్వనేని సతీష్ కుమార్,ఎన్ భాస్కర్ రెడ్డి,పురోహితులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రతపై అవగాహన ముఖ్యం - ఎస్సై సందీప్ రెడ్డి

చింతలపాలెం, మార్చి 27 (ప్రజా జ్యోతి) : ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చింతలపాలెం పోలీసులు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దొండపాడు గ్రామం వద్ద ప్రయాణికులు, కార్మికులకు రోడ్డు నియమ నిబంధనలపై గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై సందీప్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో భాగంగా భద్రతా చర్యలను ప్రజలకు వివరించడం జరుగుతోందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు నియమాలను కచ్చితంగా పాటించడం అవసరమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రాంగ్ రూట్ లో వాహనాలు నడపకూడదని సూచించారు. అలాగే ఎక్కడపడితే అక్కడ రోడ్లు దాటకుండా ట్రాఫిక్



నియమాలను పాటించాలని ప్రజలను కోరారు. రోడ్డు భద్రతపై అవగాహన కలిగించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని ఎస్సై సందీప్ రెడ్డి అన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో వైభవోపేతంగా నవమి వేడుకలు









మిర్యాలగూడ, మార్చి 27,( ప్రజాజ్యోతి ):

పట్టణంలోని బంగారుగడ్డ లో శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ సహకారంతో ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పాల్గొన్నారు. శాస్త్రోక్తంగా వేద పండితులు స్వామివార్ల కళ్యాణం జరిపించారు. పెద్ద బజార్ లోని శ్రీరామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం వేడుకగా నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, దేశిడి శేఖర్ రెడ్డి, సోమగాని శ్రీను, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, కర్ణాటి రమేష్, తల్లం అశోక్, సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారిగడ్డలో ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్





మిర్యాలగూడ, మార్చి 27,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ పట్టణంలోని బంగారిగడ్డలో శుక్రవారం ఓ ఇంటిపై దాడి చేసి ఏడుగురు పేకాటరాయలను అరెస్టు చేసినట్లు మిర్యాలగూడ టూ టౌన్ సీఐ జెట్టి సోమనర్సయ్య తెలిపారు. స్థానిక టూ టౌన్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిందితులను హాజరు పరిచి కేసు వివరాలు వెల్లడించారు. పట్టణానికి చెందిన షేక్ హుస్సేన్ బాబా, మహమ్మద్ అజీజ్, షేక్ షఫీ, షేక్ ఇమ్రాన్, మహమ్మద్ జమాల్ బాబా, షేక్ ఇమ్రాన్ అలియాస్ జగదీష్, వేముల ధనంజయ్ లు నగదు పందాలుగా పెట్టి పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ రాంబాబు, సిబ్బందితో కలిసి మెరుపు దాడి చేయడంతో నిందితులు పట్టుపడ్డారు. వారి వద్ద 9213 రూపాయల నగదు, ఆరు సెల్ ఫోన్లు, రెండు మోటార్ సైకిల్ పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ సోమనరసయ్య మాట్లాడుతూ పట్టణంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. సి ఐ, ఎస్ ఐ తోపాటు ఈ దాడుల్లో పాల్గొన్న కానిస్టేబుళ్లు కళ్యాణ్, ఎస్ డి సమద్, రాజశేఖర్, అఖిల్, ఏడుకొండలు బృందాన్ని డిఎస్పి కె. రాజ శేఖర్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

# మానవ హక్కుల రాష్ట్ర కార్యదర్శిగా బ్రహ్మనంద రెడ్డి బాధ్యతల స్వీకారం

నాగార్జునసాగర్,మార్చి 27 ప్రజా జ్యోతి

మానవ హక్కుల పరిరక్షణే ధ్యేయంగా జాతీయ స్థాయిలో సేవలు అందిస్తున్న హ్యూమన్ రైట్స్ ప్రజా పరిరక్షణ సంస్థలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కె.బ్రహ్మనంద రెడ్డి నియమితులయ్యారు



ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఆయనకు సంబంధించిన అధికారిక గుర్తింపు కార్డును అందజేశారు.ఈ నియామకం మార్చి 10, 2027 వరకు అమల్లో ఉంటుందని సంస్థ వర్గాలు వెల్లడించాయి.తన నియామకంపై బ్రహ్మనంద రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ,తనకు అప్పగించిన బాధ్యతను అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తానని తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ మానవ హక్కుల ఉల్లంఘన జరిగినా,బాధితులకు న్యాయం చేకూరే వరకు సంస్థ తరపున పోరాడతానని ఆయన స్పష్టం చేశారు.

# పీపల్‌పహాడ్‌లో కన్నులపండువగా సీతారాముల కల్యాణోత్సవం

- 80 ఏళ్ల పురాతన విగ్రహాలకు వైభవంగా వేడుకలు





చౌటుప్పల్,మార్చి 27 ( ప్రజా జ్యోతి ) :

పీపల్‌పహాడ్ గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సుమారు 80 ఏళ్ల చరిత్ర కలిగిన సీతారామచంద్రస్వామి విగ్రహాలకు జరిగిన కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ కమిటీ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య సాగాయి. వేదఘోషల మధ్య నయనానందకరం కల్యాణోత్సవంలో కానుగుల వెంకటరమణ--మానస దంపతులు, సికులమెట్ల కుటుంబ సభ్యులు పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుల వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి కల్యాణ ఘట్టం నయనానందకరంగా జరిగింది. భక్తులతో కిక్కిరిసిన ఆలయం గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కళకళలాడింది. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు రామాలయం కమిటీ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల కల్యాణోత్సవం

**భక్తులతో కిటకిటలాడిన ఆంజనేయస్వామి ఆలయం**

**కనగల్ మార్చి 27, (ప్రజా జ్యోతి):**

కనగల్ మండల పరిధిలోని బోయినపల్లి గ్రామంలోని శ్రీఆంజనేయస్వామి గుడిలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవం ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణతో శాస్త్రోక్తంగా స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించారు.ప్రత్యేక పూజలు,మంగళవాయిద్యాల మధ్య సీతారాముల కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించగా, భక్తులు పెద్ద ఎత్తున హాజరై భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.ఈ సందర్భంగా కల్యాణోత్సవం అనంతరం అన్నదానం నిర్వహించగా, గ్రామ సర్పంచ్ వంపు నాగమణి జానయ్య ఉప సర్పంచ్ బిక్షాల మహేష్ సింగం లక్ష్మీనారాయణ గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేశారు.ఈ సందర్భంగా భక్తులు సీతారాముల ఆశీస్సులు పొందినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు.



# కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం

**అత్యంత వైభవంగా వేడుకలు**

**భారీగా తరలివచ్చిన భక్తులు**

**నాగార్జునసాగర్ మార్చి 27 ప్రజా జ్యోతి**





నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని మారుతి వారి గూడెం గ్రామంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో,కన్నుల పండుగగా నిర్వహించారు.గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో.వేద మంత్రాల సాక్షిగా జగదభిరాముని కళ్యాణం జరిగింది, శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి .అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య,మంగళ వాయిద్యాల మోతతో సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించి భక్తులు తమ భక్తిని చాటుకున్నారు.ఈ కళ్యాణ వేడుకకు మారుతి వారి గూడెం గ్రామ ప్రజలు,పరిసర ప్రాంతాల నుంచి పెద్దలు,యువత మరియు చిన్నారులు భారీ ఎత్తున తరలివచ్చారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా భక్తులు క్యూలైన్లలో నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు.గ్రామమంతా జై శ్రీరామ్ నామస్మరణతో మారుమోగిపోయింది. కళ్యాణ అనంతరం భక్తుల సౌకర్యార్థం గ్రామస్తుల సహకారంతో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కళ్యాణాన్ని తిలకించిన భక్తులందరూ ప్రసాదాన్ని స్వీకరించరు వేసవి దృష్ట్యా భక్తులకు పానకం,వడపప్పు పంపిణీ చేశారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ శ్రీ సీతారాముల వారి కళ్యాణం గ్రామంలో ప్రతి ఏటా ఇదే విధంగా అత్యంత వైభవంగా,ప్రశాంతమైన వాతావరణంలో జరగాలని కోరుకుంటున్నాము.స్వామివారి ఆశీస్సులతో గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని,అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,స్వచ్ఛంద కార్యకర్తలు మరియు యువకులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

**భక్తి పారవశ్యంలో పట్టణ ప్రజలు**

**నాగార్జునసాగర్,మార్చి 27 ప్రజా జ్యోతి**

లోక కళ్యాణార్థం సాక్షాత్తుఆ శ్రీమహావిష్ణువు రాముడిగా అవతరించిన పవిత్ర పుణ్యదినం శ్రీరామనవమి,ఈ శ్రీరామ నవమి వేడుకలు నాగార్జునసాగర్ పట్టణంలో అత్యంత వైభవంగా జరిగాయి



పైలాన్ కాలనీ,హిల్ కాలనీలలోని దేవాలయాలు భక్తజన సందోహంతో కిక్కిరిసిపోయాయి.మండుటెండలను సైతం లెక్కచేయకుండా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు.పైలాన్ కాలనీలోని కోదండ రామాలయం



ప్రధాన అర్చకులు కురిమేటి శ్రీపాద శాస్త్రి,శ్రీ సీతారామచంద్ర స్వామికి ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు,సుప్రభాత సేవ,అభిషేకం అనంతరం సీతారాములను పెళ్లి కుమారుడు,పెళ్లి కుమార్తెగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.వేద మంత్రాల సాక్షిగా,మంగళ వాయిద్యాల మోత మధ్య సీతమ్మ మెడలో రామయ్య మూడు ముళ్లు వేయగా భక్తులు జై శ్రీరామ్ అంటూ చేసిన నామస్మరణతో ఆ ప్రాంతమంతా మారుమోగిపోయింది.హిల్ కాలనీలోని శ్రీ రమా సహిత నారాయణస్వామి,కెనాల్స్ శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆలయ ప్రాంగణాలను మామిడి తోరణాలు,పూల మాలలతో సుందరంగా అలంకరించారు.కళ్యాణం అనంతరం భక్తులకు ముత్యాల తలంబ్రాలు,తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.కళ్యాణానికి విచ్చేసిన భక్తులందరికీ ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పానకం,వడపప్పు పంపిణీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది,భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు,స్వచ్ఛంద కార్యకర్తలు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.సాగర్ తీరంలో జరిగిన ఈ వేడుకలు భక్తులకు కన్నుల పండుగను తలపించింది.రాముడి ఆశీస్సులతో లోకమంతా సుభిక్షంగా ఉండాలని అర్చకులు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో,వై సత్యనారాయణ రెడ్డి,రవిచంద్ర,జెన్కో నవీన్,స్వాతి,శ్రీనివాస్,నాగరాజు.పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు బుద్ధవనం రానున్న 22 దేశాల బౌద్ధ ప్రతినిధులు

నాగార్జునసాగర్,మార్చి,27 ప్రజా జ్యోతి

అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ టూరిజం నిర్మించిన నాగార్జునసాగర్ లోని బుద్ధ వనానికి 22 దేశాల బౌద్ధ ప్రతినిధులు శనివారం సందర్శించనున్నట్లుగా బుద్ధ వనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ప్రపంచ శాంతి పై అంతర్జాతీయ బౌద్ధ సదస్సు–2026 శుక్రవారం తెలంగాణ టూరిజం బుద్ధవనం, వియత్నాం బౌద్ధ సంఘం సంయుక్తంగా హైదరాబాదులో నిర్వహించిన బౌద్ధ సదస్సు లో 22 దేశాల బౌద్ధ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సదస్సులో తెలంగాణ టూరిజం మంత్రి జూపల్లి కృష్ణారావు తోపాటు పలువురు ఉన్నత అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 10 గంటలకు బుద్ధవనం చేరుకొని బుద్ధచరితవనంలోని బుద్ధ పాదాల వద్ద పుష్పాంజలి ఘటించిన అనంతరం బుద్ధవనంలోని సమావేశ మందిరంలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారు.అనంతరం మహాస్తూపం ధ్యాన మందిరంలో ధ్యాన కార్యక్రమంలో పాల్గొని మధ్యాహ్నం తెలంగాణ టూరిజం లాంచిలో నాగార్జున కొండను సందర్శిస్తారు. ఈ బృందంలో శ్రీలంక దేశపు బుద్ధ శాసన, బౌద్ధ మత సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి హినిడుమ సునీల్ సెనెవి, వియత్నాం బౌద్ధ సంఘం ఉపాధ్యక్షులు తిచ్ నహత్ తు,శ్రీలంక దేశపు ఉన్నత స్థాయి ముఖ్య పీఠాధిపతి అగ్గమహా కసప మహా తేరో,సౌత్ కొరియా గ్లోబల్ పీస్ అంబాసిడర్ మున్ యోంగ్ జో లతో పాటు పలు దేశాల బౌద్ధ ప్రతినిధులు సందర్శించనున్నట్లుగా తెలిపారు.

# కస్తాల గ్రామంలో సీతారాముల కళ్యాణం బ్రహ్మోత్స వేడుకలు



**చండూరు మర్చి 27 ( ప్రజా జ్యోతి ) :**

కస్తాల గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారామచంద్రస్వామి విగ్రహాలకు జరిగిన కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. గ్రామ పాలకవర్గ ఆధ్వర్యంలో వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య సాగాయి.వేదఘోషల మధ్య నయనానందకరం కల్యాణోత్సవంలో 10 జంటల దంపతులు పూజకు కూర్చోగా అర్చకుల వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి కల్యాణ ఘట్టం నయనానందకరంగా జరిగింది.భక్తులతో కిక్కిరిసిన ఆలయం గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కళకళలాడింది.

భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కళ్యాణం తగనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు రామాలయం కమిటీ ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

## శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో స్వామి వారికి పట్టు వస్త్రాలు..

## అన్నదాన కార్యక్రమం..

## గ్రామ సర్పంచ్ గూడూరు అజయ్ రెడ్డి సాధన





**నల్గొండ మార్చి 27 (ప్రజాజ్యోతి)**

శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం నల్గొండ మండలం దీపకుంట గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ సన్నిధిలో సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛారణలతో శాస్త్రోక్తంగా అభిషేకం చేసి, అంగరంగ వైభవంగా మంగళ వాయిద్యాల నడుమ కన్నుల పండుగగా జరిగింది. స్వామివారి కల్యాణ మహోత్సవం దీపకుంట గ్రామంలో సంద నాగయ్య విమల, తెలగమల్ల నరేష్, గీతాంజలి, శివనేని అరుణ్ కుమార్ రమణ, దంపతులు జరిపించారు. దీపకుంట శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కల్యాణోత్సవాన్ని తిలకించారు. స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.జై శ్రీరామ్ అనే నామముతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. అనంతరం గ్రామ సర్పంచ్ గూడూరు అజయ్ రెడ్డి సాధన రెడ్డి దంపతులు, భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసి అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ తెలగమల్ల నరేష్, నామ పెద్దలు మాధరి చిన్న అంజయ్య బోగరి శంకరయ్య నామ రాములు, మాదరి కోటేష్ నామ వెంకటేశం యనమల్ల శ్రీను పెరమళ్ళ మధు, నవీన్,,నామ శ్రీను, శేఖర్, నామ వెంకన్న, రాజు, కార్తీక్ సతీష్, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**కోదాడ టౌన్,మార్చి27(ప్రజా జ్యోతి):**

ప్రజలు లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోదాడ రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి... సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ...కక్షిదారులు తమ కేసుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి, రాజీ మార్గాన్ని అనుసరించడం ద్వారా తక్షణ పరిష్కారాలను పొందవచ్చని తెలిపారు. లోక్ అదాలత్‌ల ద్వారా సాధారణ న్యాయస్థానాలతో పోలిస్తే తక్కువ సమయంలోనే కేసులు పరిష్కారం అవుతాయని, ఖర్చులు కూడా గణనీయంగా తగ్గుతాయని ఆయన వివరించారు. న్యాయపరమైన ప్రక్రియలో పడే సమయం, డబ్బు, శ్రమలను ఆదా చేసుకోవడానికి ఇది మంచి అవకాశమని అన్నారు.

ప్రత్యేకంగా చిన్నచిన్న వివాదాలు, కుటుంబ సమస్యలు, రుణాల



వివాదాలు, ట్రాఫిక్ కేసులు వంటి అనేక అంశాలను లోక్ అదాలత్‌లో సులభంగా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. ఇరుపక్షాలు పరస్పర అవగాహనతో ముందుకు వస్తే శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని చెప్పారు.

# డయాగ్నస్టిక్ సెంటర్, 'మన మండి' హోటల్ ప్రారంభం

**చౌటుప్పల్, మార్చి 27 (ప్రజా జ్యోతి):**

చౌటుప్పల్ పట్టణంలోని చిన్నకొండూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 'లావణ్య డయాగ్నస్టిక్ సెంటర్'ను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి--లక్ష్మి దంపతులు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలోని 'మన మండి' హోటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాన్యులకు ఆధునిక వైద్య సేవలు చేరువ కావాలని అన్నారు. స్థానికులు పరీక్షల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తక్కువ ఖర్చుతో నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. అలాగే 'మన మండి' హోటల్‌లో వినియోగదారులకు




శుభ్రమైన, రుచికరమైన ఆహారం అందించాలని నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో పబ్బు రాజు గౌడ్, చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మొగుదాల రమేష్ గౌడ్, ఉబ్బు వెంకటయ్య, బోయ అంబేద్కర్, దుబ్బక ఆకాష్ రెడ్డి, గొడుగు మహేష్, వైద్య సిబ్బంది మరియు ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు మగువ నూతన క్లబ్ నియామకం.

## తొలి అధ్యక్షురాలుగా వన్నం నాగదేవి

## మొదటి రోజే రూ,25 వేల ఆర్థిక సాయం...

లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు ఆధ్వర్యంలో నూతనంగా మహిళల లయన్స్ క్లబ్ ను ఏర్పాటు చేశారు. స్థానిక సత్యభాస్కర థియేటర్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు మగువ పేరుతో 25 మంది మహిళా సభ్యులతో మణుగూరు నూతన లేడీస్ క్లబ్ అధ్యక్షురాలుగా వన్నం నాగదేవిని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.సెక్రటరీగా మేదరమెట్ల లక్ష్మీ ట్రెజరర్ గా గాజుల నాగేశ్వరీ లచే 320 ఈ లయన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్మోహన్ రేపాల పదవి ప్రమాణ స్వీకారం చేయించారు.ప్రమాణ స్వీకారం అనంతరం క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. సమాజంలోని నిరుపేద మహిళలకు ఆరోగ్యపరమైన,విద్యార్థినులకు విద్యకు సంబంధించిన వాటికి తమ సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తామన్నారు.అన్ని రంగాలలో ముందు ఉంటున్న మహిళలు సమాజసేవలో కూడా ముందుకు రావాలని అభిప్రాయపడ్డారు.

**తొలిరోజే రూ,25 వేల ఆర్థిక సాయం**

తొలిసారిగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పడిన లయన్స్ క్లబ్ ఆఫ్ మగువ ఆధ్వర్యంలో మణుగూరులోని విఠల్ రావు లో క్యాన్సర్ తో బాధ పడుతున్న పడాల సాయి కుమార్ కుటుంబానికి 25 వేల రూపాయల నగదును లేడీస్ క్లబ్ ఏర్పాటు అయిన తొలిరోజే అందజేసి మగువల ఔదార్యాన్ని చాటారు. కార్యక్రమంలో 320 ఈ డిస్ట్రిక్ట్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లు కాపా మురళి కృష్ణ,అమృతవల్లి కోటేశ్వర రావు,సి హెచ్.శివ ప్రసాద్,లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు చార్టర్ ప్రెసిడెంట్ పిల్లారి శెట్టి హరిబాబు, గాజుల రమేష్, గాజుల పూర్ణ చందర్ రావు,చంద్ర మోహన్,జెడ్ సి మొత్తంశెట్టి నాగేశ్వరరావు,కార్యదర్శి శ్రీనివాస్,ట్రెజరర్ నాగేశ్వర రావు, శ్రీరాములు,డాక్టర్ సమ్మయ్య,లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తుపల్లి,లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం, లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా, లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు సభ్యులు పాల్గొన్నారు.